సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :63,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-,

శనివారం 21-03-2026




## అమెరికా వదిలి వెళ్తే రూ. 2.40 లక్షల నగదు



- అమెరికాలో ఉన్న వలసదారులకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది.

అమెరికాలో ఉన్న వలసదారులకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి తమ స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ ప్రభుత్వం 'ప్రాజెక్ట్ హోమ్‌కమింగ్' మిగతా 2లో

## హార్మూజ్ వద్ద అమెరికా భయానక దాడులు.. ఇరాన్‌కు భారీ నష్టం?




- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఇరాన్ సైతం ప్రతిదాడులు చేస్తోంది.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఇరాన్ సైతం ప్రతిదాడులు చేస్తోంది. ఇలాంటి తరుణంలో హార్మూజ్ జలసంధి విషయంలో అమెరికా ఫుల్ ఫోకస్ పెట్టింది. జలసంధిని తిరిగి తెరిచేందుకు మిగతా 2లో

### రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను

## ప్రారంభించకపోవడం దారుణం



- మొక్కజొన్న రైతుల సమస్యలపై కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన హరీశ్‌రావు.. గన్‌పార్క్ నుంచి బీఆర్ఎస్ సభ్యుల ర్యాలీ
- రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.
- వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు.

రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ మిగతా 2లో

### "తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే

# మా ప్రభుత్వ లక్ష్యం.

**2029లోనే అసెంబ్లీ ఎన్నికలు**

**మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సీరియస్..**

**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం..**

- తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు
- ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు.
- రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు.
- ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.
- జాతీయ స్థాయి పరిణామాలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో 2029లోనే ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు
- ఆయన స్టేషన్ బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. ఇందులో మా ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని స్పష్టం చేశారు.




తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారుప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయి పరిణామాలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో 2029లోనే మిగతా 2లో

## బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయి

డ్రగ్స్ కేసు.. సిట్ అంటేనే కూర్చోవడం: బీజేపీ సెటైర్లు
వందేమాతరాన్ని అవమానిస్తే కాంగ్రెస్ మౌనం!
వందేమాతరం వివాదం: మజ్లిస్‌పై చర్యలు తీసుకోవాలి
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైరికల్ కామెంట్స్ చేశారు. డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో సిట్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైరికల్ కామెంట్స్ చేశారు. డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో సిట్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. సిట్ అంటేనే కూర్చోవడం అంటూ ఎద్దేవా చేశారు. నాయకులే డ్రగ్స్ పార్టీలో పాల్గొనడం బాధాకరం అని వ్యాఖ్యానించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తాజాగా సాక్షితో మాట్లాడుతూ..'తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలి స్తామని రేవంత్ చెప్పినవన్నీ ఉత్త మాటలే అలా జరిగితే.. ఫాంహౌస్‌కు డ్రగ్స్ ఎలా వచ్చాయి. నాయకులే డ్రగ్స్ పార్టీలో పాల్గొనడం మిగతా 2లో

### ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని

## దీని ద్వారా నిరూపితమైంది



- 'ఇప్పుడు నమ్మకం వచ్చింది': కవిత ఇంట్రెస్టింగ్ ట్వీట్
- ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా.విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, మిగతా 2లో

## రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలి

**ఎంపీల వీడ్కోలు వేళ ప్రధాని మోదీ భావోద్వేగం**

- రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు : ప్రధాని మోదీ
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఆసక్తికర పరిణామాల మధ్య కొనసాగుతున్నాయి



న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఆసక్తికర పరిణామాల మధ్య కొనసాగుతున్నాయి. ఒకవైపు రాజ్యసభలో పదవీ విరమణ పొందుతున్న సభ్యులకు వీడ్కోలు పలుకుతూ ప్రధాని మోదీ ప్రసంగించగా, మరోవైపు ఎల్పీజీ సంక్షోభంపై విపక్షాలు కేంద్రాన్ని చుట్టుముట్టాయి.రాజ్యసభ నుంచి పదవీ విరమణ పొందుతున్న ఎంపీలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. దేశ నిర్మాణంలో, పార్లమెంటరీ చర్చల్లో వారు పోషించిన పాత్రను కొనియాడారు. సభలో చోటుచేసుకున్న మిగతా 2లో

### మమ్ముల్ని ప్రేమించారు..

## మోదీని పెళ్లి చేసుకున్నారు

**గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసు**

- ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే రాజ్యసభలో నవ్వులు పూయించారు.
- రాజ్యసభ నుంచి రిటైర్ అవుతున్న నేపథ్యంలో.. సభలో వీడ్కోలు ప్రసంగం చేశారు.
- తన రాజకీయ జర్నీ గురించి కొంత వివరించారు. ప్రస్తుత కాలపరిమితి ముగియడంతో.. మాజీ ప్రధాని దేవగౌడ, ఎన్సీపీ నేత శరద్ పవార్ కూడా వీడ్కోలు తీసుకుంటున్నారు.



ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే ఇవాళ రాజ్యసభలో నవ్వులు పూయించారు. రాజ్యసభ నుంచి రిటైర్ అవుతున్న నేపథ్యంలో.. సభలో వీడ్కోలు ప్రసంగం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన సభలో మిగతా 2లో

## బీజేపీలోకి ఆహ్వానిద్దామా?



- కాంగ్రెస్ పార్టీకి త్వరలో రాజీనామా చేస్తానని ప్రకటించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి తదుపరి రాజకీయ అడుగులు ఏ పార్టీ వైపు అనేది రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.
- ఈ నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్.. జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ప్రపోజల్‌ను రాష్ట్ర నాయకత్వం ముందు ఉంచినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

కాంగ్రెస్ పార్టీకి త్వరలో రాజీనామా చేస్తానని ప్రకటించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి తదుపరి రాజకీయ అడుగులు ఏ పార్టీ వైపు అనేది రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మిగతా 2లో

### డ్రగ్ టెస్టుకు నేను సిద్ధమని చెప్పా..

# మరి ఏమైందో

**రాజీనామాకు కట్టుబడి ఉన్నా**

**అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు**

- పాకిస్తాన్ రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చిన సంస్థకు మూసీ డీపీఆర్: కేటీఆర్
- అందుకే సభ నుంచి వాకౌట్
- మూసీ ప్రక్షాళనకు కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకే మేం వ్యతిరేకం: కేటీఆర్
- మొయినాబాద్ డ్రగ్స్ కేసుపె బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.
- పైలట్ రోహిత్ రెడ్డి తప్పు చేసినందుకు పార్టీ చర్యలు తీసుకుందన్నారు. ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.
- డ్రగ్ టెస్టులను నేను సిద్ధమని చెప్పానని మరి ఏమైందో అని ప్రశ్నించారు.
- మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్‌లో అసంతృప్తి ఉన్నట్లుంది.ఆయన విషయంలో మేం ఎలాంటి చర్చలు చేయలేదన్నారు.



మొయినాబాద్ డ్రగ్స్ కేసుపె బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.పైలట్ రోహిత్ రెడ్డి తప్పు చేసినందుకు పార్టీ చర్యలు తీసుకుందన్నారు. ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. డ్రగ్ టెస్టులను నేను సిద్ధమని చెప్పానని మరి ఏమైందో అని ప్రశ్నించారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మిగతా 2లో

### అన్నీ పోను నెలకు

## రూ.70 వేలు సంపాదిస్తున్నారు



- మౌలిక వసతులకు రూ.100 కోట్లు..
- రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన మండలి వేదికగా స్పష్టం చేశారు.
- బుధవారం మండలిలో జరిగిన చర్చలో భాగంగా ఆర్టీసీ పురోగతి, మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ఆయన వివరించారు.

రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి మిగతా 2లో

# అమెరికా వదిలి వెళ్తే రూ. 2.40 లక్షల నగదు

అనే వినూత్న పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.దీనికి సంబంధించి మే 9, 2025న అధ్యక్షుడు ట్రంప్ ఒక ప్రత్యేక ప్రకటన పై సంతకం చేశారు. స్వచ్ఛందంగా దేశాన్ని విడిచి వెళ్ళే అక్రమ వలసదారులకు ఆర్థిక సాయం తో పాటు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. తొలుత 1,000 డాలర్లుగా ఉన్న ఈ నగదు ప్రోత్సాహాన్ని, జనవరి 2026 నుంచి ప్రభుత్వం 2,600 డాలర్లకు (సుమారు రూ. 2.15 లక్షల నుంచి రూ. 2.40 లక్షలు) పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' (జదీూ ఎశీఎవ) అనే మొబైల్ యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసిన వారికి ప్రభుత్వం ఉచితంగా విమాన టిక్కెట్లు అందించడమే కాకుండా, వారు తమ స్వదేశానికి చేరుకున్నట్లు యాప్ ద్వారా ధ్రువీకరణ జరిగిన వెంటనే సదరు నగదు బోనస్‌ను అందజేస్తుంది. ఈ పద్ధతి ద్వారా వచ్చే వారిని అరెస్ట్ చేయకుండా, ఎటువంటి బేడీలు లేకుండా సాధారణ ప్రయాణికుల్లా గౌరవప్రదంగా పంపిస్తామని హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం స్పష్టం చేసింది. అంతేకాకుండా, గతంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు పడే జరిమానాలను కూడా ఈ పథకం కింద ప్రభుత్వం మాఫీ చేస్తుంది.ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన ఆర్థిక కారణం ఉంది. ఒక అక్రమ వలసదారుడిని బలవంతంగా డిపోర్ట్ చేయడానికి ప్రభుత్వానికి సుమారు 18,245 డాలర్ల ఖర్చవుతుండగా, ఈ ఎగ్జిట్ బోనస్ పథకం ద్వారా కేవలం 5,100 డాలర్లతోనే పంపే అవకాశం ఉందని అధికారులు లెక్కలు వేశారు. దీనివల్ల ఒక్కో వ్యక్తిపై సుమారు 13,000 డాలర్ల మేర అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్ము ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా లక్షలాది మంది స్వచ్ఛందంగా తమ దేశాలకు వెళ్ళిపోవడానికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

## హార్మూజ్ వద్ద అమెరికా భయానక దాడులు.. ఇరాన్‌కు భారీ నష్టం?

చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ కీలక జలమార్గం సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేసింది.అమెరికా సైన్యం తాజాగా హార్మూజ్ జలసంధి వద్ద ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలపై అత్యంత శక్తివంతమైన బాంబులతో దాడి చేసింది. జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో పటిష్టంగా ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలపై పలు 5,000-పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబులను ప్రయోగించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లోని ఇరాన్ నౌకా విధ్వంసక క్రూయిజ్ క్షిపణులు జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి ముప్పుగా పరిణమించాయి అని చెప్పుకొచ్చింది.అమెరికా, ఇజ్రాయెల్ తమ దేశంపై చేస్తున్న యుద్ధానికి ప్రతీకారంగా, ప్రపంచ చమురులో ఐదో వంతు ప్రవహించే హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన తర్వాత ఈ బాంబు దాడి జరిగింది. ఈ దిగ్బంధనం సముద్ర రవాణాను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలకు కారణమైన విషయం తెలిసిందే. అయితే, జలసంధిపై ఇరాన్ ఇప్పటికే ఒక ప్రకటన కూడా చేసింది. యుద్ధంలో పాల్గొనని దేశాలకు చమురు సరఫరా చేసే నౌకలకు అనుమతిస్తున్నట్టు తెలిపింది.2022లో ఎయిర్ ఫోర్స్ టైమ్స్ నివేదిక ప్రకారం, బంకర్ బస్టర్ అని పిలవబడే ఈ బాంబుల ఖరీదు సుమారు వ288,000. అయినప్పటికీ, గత సంవత్సరం ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా వేసిన 30,000 పౌండ్ల (13,600 కిలోల) బాంబుల కంటే ఇవి తక్కువ శక్తివంతమైనవి. ఇవి సాధారణ బాంబులతో ధ్వంసం చేయలేని భూగర్భ బంకర్లు, కాంక్రీట్ కట్టడాలు వంటి గట్టి నిర్మాణాలను ఛేదించడానికి ఉపయోగిస్తారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణం

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

# ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని దీని ద్వారా నిరూపితమైంది

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా.విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇండ్లు కూల్చేసిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రకటించింది.. ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం నిరూపితమైంది.750 మంది ఇండ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిందనే భావన వారిలో నెలకొన్నది. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశాము. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉంది. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వం వెంటబడుతుంది. నిజ నిర్ధారణ కమిటీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు సంపూర్ణంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నా' అని కవిత కోరారు.ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ఘటన ద్వారా నిరూపితమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. వెలుగుమట్లలో 750 మంది పేదల ఇళ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని పేర్కొన్నారు.ఇళ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. 750 మంది ఇళ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మిగిలిన వారిలో తమకు అన్యాయం జరిగిందనే భావన నెలకొందని అన్నారు.పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం తాము నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు.

# బీజేపీలోకి ఆహ్వానిద్దామా?

ఈ నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్.. జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ప్రపోజల్‌ను రాష్ట్ర నాయకత్వం ముందు ఉంచినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జగిత్యాల కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎపిసోడ్ మొదలైనప్పటి నుంచి అర్వింద్ పలు సందర్భాల్లో జీవన్ రెడ్డికి అనుకూలంగా మాట్లాడడం ఇందుకు మరింత బలాన్ని చేకూర్చుతుంది. కాంగ్రెస్‌పై అసంతృప్తితో రగులుతున్న జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించే అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావులతో అర్వింద్ చర్చించినట్టు సమాచారం. జీవన్ రెడ్డి నిజంగానే జాతీయ పార్టీ అయిన బీజేపీ వైపు మొగ్గు చూపుతారా లేక మరో పార్టీలో చేరతారా? అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లిపోవాలని తాను కోరుకోవడం లేదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసిన కామెంట్స్‌పై జీవన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రస్తుత సమస్యకు కారణమని ఆరోపించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నాడో ముందు తెలుసుకోవాలని ఆ తర్వాత కలిసి పని చేయడం గురించి ఆలోచిద్దామని అన్నారు. అసలు తాను పార్టీని వీడాలనుకోవడానికి మూల కారణం ఎమ్మెల్యేనేనని, నాలుగు దశాబ్దాల అనుబంధం ఉన్న పార్టీని ఎవరు వదులుకోవాలని కోరుకోరని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పీకర్ తేల్చారని అలాంటప్పుడు తనతో కలిసి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు.అలాగే కలిసి పనిచేయడం అంటే పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం కాదని జీవన్ రెడ్డి హితవు పలికారు. కలిసి పని చేస్తున్నాననే నెపంతో పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో జోక్యం చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

## అన్నీ పోను నెలకు రూ.70 వేలు సంపాదిస్తున్నారు

పొన్నం ప్రభాకర్ శాసన మండలి వేదికగా స్పష్టం చేశారు.బుధవారం మండలిలో జరిగిన చర్చలో భాగంగా ఆర్టీసీ పురోగతి, మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ఆయన వివరించారు. రాష్ట్రంలో రవాణా రంగాన్ని మహిళా సాధికారతతో ముడిపెట్టామని మంత్రి తెలిపారు. "సుమారు 600 బస్సులకు మహిళలనే యజమానులను చేశాం. ఈ వినూత్న పథకం ద్వారా మహిళలు కేవలం ప్రయాణికులే కాదు, వ్యాపారవేత్తలుగా మారుతున్నారు. బ్యాంక్ ఈఎంఐలు చెల్లించిన తర్వాత కూడా ఒక్కో మహిళా యజమానికి నెలకు రూ.70 వేల నికర ఆదాయం మిగులుతోంది" అని పొన్నం వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని, దీనికి తోడు ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బస్ స్టేషన్లలో రూ.100 కోట్లతో మౌలిక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. అలాగే, ప్రజా రవాణాను మరింత చేరువ చేసేందుకు ఏటూరునాగారం, పెద్దపల్లి జిల్లాల్లో కొత్తగా బస్ డిపోలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని మంత్రి తెలిపారు. విధి నిర్వహణలో ఉండి కార్మికులు మరణిస్తే, వారి కుటుంబాలకు రూ.1 కోటి భీమా అందేలా ప్రత్యేక ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇది కార్మికుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# "తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం.

ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి అత్యంత కఠినంగా స్పందించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పటికే 9 మంది అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. "ఈ కేసులో ఏలూరు ఎంపీ (పుట్టా మహేష్ కుమార్) పట్టుబడ్డారు. ఆయన స్టేషన్ బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. ఇందులో మా ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని స్పష్టం చేశారు."తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. డ్రగ్స్ విషయంలో ఎంతటి వారైనా సరే, ఉక్కుపాదంతో అణిచివేస్తాం. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను సరిదిద్దుతూ, వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు.అంతకముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం స్పష్టం చేశారు.కాగా.. ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు గ్యాస్ సరఫరా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్షణమే ప్రజలకు గ్యాస్ అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్లు అర్హులైన వారికి చేరేలా చూడాలని, ఇందులో ఎలాంటి డైవర్షన్లు ఉండకూడదని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ లభ్యత కూడా పెరిగేలా చూడాలన్నారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీలోని కేజీ బేసిన్ సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.రాష్ట్రంలోని దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకను ప్రకటించింది. వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం మంగళగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు.ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారితో పాటు ప్రయాణించే సహాయకులకు టిక్కెట్‌లో 50 శాతం రాయితీ లభిస్తుంది. గతంలో పరిమిత వర్గాలకే వర్తించిన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 4 నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు విస్తరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. మహిళల కోసం ఉద్దేశించిన 'స్త్రీ శక్తి' బస్సుల్లో కూడా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తారు. ప్రయాణం ముగిశాక ముఖ్యమంత్రి వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేలు 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కోసం రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పిస్తోంది.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నాను.

# డ్రగ్ టెస్టుకు నేను సిద్ధమని చెప్పా.. మరి ఏమైందో

మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్‌లో అసంతృప్తి ఉన్నట్లుంది.ఆయన విషయంలో మేం ఎలాంటి చర్చలు చేయలేదన్నారు. ఎప్పుడు, ఎక్కడికి రావాలో కేసీఆర్ కు తెలుసని మమ్మల్నే తట్టుకోవట్లేదు.. ఇక వారికి కేసీఆర్ ఎందుకు అన్నారు.రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు భట్టి విక్రమార్క చెప్పారు. వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు ఉత్తర్వు చూపిస్తే రాజీనామా చేస్తానన్నాను. అందుకు నేను రాజీనామా చేయాలని సీతక్క అంటున్నారు. కానీ సీతక్క మాటల్లో అర్థం లేదన్నారు. సభను తప్పుదోవ పట్టించిన భట్టి రాజీనామా చేయాలా లేక నేను చేయాలా అని ప్రశ్నించారు. ఉత్తర్వులు చూపిస్తే రాజీనామాకు సిద్ధమన్న మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మూసీ, హ్యామ్ రోడ్లలో అవినీతిపై మా ప్రభుత్వం వచ్చాక విచారణ చేపడతామన్నారు. పార్టీ మారి.. ఆ పార్టీ తరపున పోటీ చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి ఎందుకు నోరు మెదపట్లేదని నిలదీశారు. కోటి ఎకరాలు నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయి.మూసీ డీపీఆర్ విషయంలో మొత్తం ప్లేట్ మార్చారు. మంత్రుల కంటే అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు. ఆరునూరైనా మూసీ ప్రాజెక్టు చేపడతామని అధికారి ఎలా చెబుతారు? అని ప్రశ్నించారు. మూసీ డీపీఆర్ ఉంటే సభలో ప్రవేశపెట్టాలని డీపీఆర్ ప్రవేశపెట్టకపోతే శ్రీధర్ బాబు సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం నడుపుతున్న వారు మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ప్రణాళిక, డబ్బు లేకుండానే ఇండ్లు కూల్చేస్తున్నారని విమర్శించారు.మూసీ ప్రక్షాళనపై ప్రభుత్వం చెబుతున్నదొక్కటి చేస్తున్నది మరొకటని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.మూసీ డీపీఆర్ తయారు చేసేందుకే 18 నెలు పడుతుందని జనవరిలో మంత్రి చెప్పారని ఇప్పుడేమో డీపీఆర్ పూర్తయిందని అంటున్నారన్నారు. 18 నెలలు పడుతుందని చెప్పి రెండు నెలల్లోనే పూర్తి చేశారా అని నిలదీశారు. ఇవాళ మూసీ డీపీఆర్?పై శాసనసభలో చర్చ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. ఒక వేళ డీపీఆర్ పూర్తయి ఉంటే సభ ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. డీపీఆర్ మాకు ఇంతవరకు అందలేదని ఏడీపీ బెబుతోందని, డీపీఆర్ తయారుకాకుండా తయారైందని చెప్పి సభను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. మూసీ డీపీఆర్ బాధ్యతలను మెయిన్ హార్ట్ సంస్థకు అప్పగించారు. కానీ ఈ సంస్థపై పాకిస్థాన్ ప్రభుత్వం రెడ్ కార్నర్ నోటీసులు పెట్టిందన్నారు.మూసీలో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి మేము తీవ్రంగా వ్యతిరేకం అని అందుకే ఈరోజు సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్ని ఇళ్లు కూలగొడుతున్నారు అనేది కూడా ఈ ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి డీపీఆర్ లేదని అంటున్నాడు. ప్రభుత్వం ఫైవ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్ వద్దు, బాధితులతోనే ప్రజలతోనే పెట్టాలని మేము డిమాండ్ చేశాము. అందుకే ప్రభుత్వ పవర్ పాయింట్ ప్రజెంటేషన్?కు మేము హాజరు కాలేదన్నారు. మూసీని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్?కు నోటీసులు ఇచ్చారని 14,00 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి 10,000 ఇళ్లకు పైగా సంబంధించి నోటీసులు ఇచ్చారన్నారు. ఖమ్మం జిల్లాలో, సొంత జిల్లాలో ఇళ్లు కూలగొడితే ఉప ముఖ్యమంత్రికి కనీసం సమాచారం లేదని విమర్శించారు. ఏడిబి లోన్ లేదన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు, ప్రణాళిక లేదని ఆరోపించారు.ఏమూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అసెంబ్లీలో మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు.

# రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలి

ఈ మార్పును ఒక పరివర్తన కాలంగా ఆయన అభివర్ణించారు. మరోవైపు దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభంపై రాజ్యసభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వివరణ ఇచ్చారు.భారత్ వినియోగించే ఎల్పీజీలో సుమారు 65 శాతం దిగుమతి చేసుకుంటున్నామని, అందులో 90 శాతం 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' మార్గం గుండానే వస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, దేశంలో గ్యాస్ సరఫరా నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. అయినప్పటికీ, గ్యాస్ ధరలు, కొరతపై విపక్షాలు తమ నిరసనను కొనసాగిస్తూనే ఉన్నాయి.ఢిల్లీలో పెరుగుతున్న మిస్సింగ్ కేసుల (ముఖ్యంగా మహిళలు, పిల్లలు)పై పార్లమెంటరీ హోం వ్యవహారాల కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కలిసి సామాజిక అధ్యయనం చేయాలని ఢిల్లీ పోలీసులకు సిఫార్సు చేసింది. శాంతిభద్రతల పరిరక్షణకు, సమర్థవంతమైన ట్రాకింగ్ మెకానిజం కోసం ఈ అధ్యయనం తోడ్పడుతుందని కమిటీ తన నివేదికలో పేర్కొంది.అసోం కాంగ్రెస్ ఎంపీ ప్రద్యుత్ బోర్డోలోయ్ రాజీనామా అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీనిపై ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ స్పందిస్తూ.. రాజీనామాపై కొంత గందరగోళం నెలకొందని, అయితే ఆయన రాజీనామా చేయలేదని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు తెలిపినట్లు పేర్కొన్నారు. అంతర్గత విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం లోక్‌సభలో బడ్జెట్ పద్దులపై చర్చ కొనసాగుతుండగా, రాజ్యసభలో వివిధ కమిటీల నివేదికల సమర్పణ ప్రక్రియ సాగుతోంది.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఇవాళ ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. రాజ్యసభలో సీనియర్ సభ్యులుగా ఉన్న మాజీ ప్రధాని దేవగౌడ, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, ఎన్సీపీ నేత శరద్ పవార్‌పై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఆ ముగ్గురూ రాజకీయాల్లో మహాయోధులన్నారు. పార్లమెంట్ కోసం వారి సగం కన్నా ఎక్కువ జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారు సభలకు హాజరవుతున్న తీరు, వారిలో అంకితభావం అసాధారణమైందన్నారు. కొత్తగా ఎంపికైన ఎంపీలు వారి నుంచి స్ఫూర్తి పొందాలని ప్రధాని ఆశించారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు.

# మమ్ముల్ని ప్రేమించారు.. మోదీని పెళ్లి చేసుకున్నారు

జరిగిన అంశాలను ప్రస్తావించారు. తన రాజకీయ జర్నీ గురించి కొంత వివరించారు. ప్రస్తుత కాలపరిమితి ముగియడంతో.. మాజీ ప్రధాని దేవగౌడ, ఎన్సీపీ నేత శరద్ పవార్ కూడా వీడ్కోలు తీసుకుంటున్నారు. అయితే ఖర్గే తన ప్రసంగంలో దేవగౌడతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. దేవగౌడ గతంలో దేశ ప్రధానిగా చేశారని, ఎన్నో కీలక పదవుల్లో బాధ్యతలు నిర్వర్తించారని, ఆయన గత 54 ఏళ్లుగా తనకు పరిచయం ఉందని, ఆయనతో కలిసి పనిచేసినట్లు ఖర్గే తెలిపారు. అయితే ఏం జరిగిందో ఏం తెలియదు కానీ, తమతో డేటింగ్ చేసి, తమను ప్రేమించిన అతను.. ప్రధాని మోదీని పెళ్లి చేసుకున్నారని అన్నారు. దీంతో సభలోని సభ్యులందరూ నవ్వేశారు. అక్కడే ఉన్న ప్రధాని మోదీ కూడా నవ్వు ఆపుకోలేకపోయారు.1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఓ ఏడాది కాలం పాటు ప్రధానిగా దేవగౌడ చేశారు. యూనైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. ఆ ఫైట్‌లో ఆ కూటమి గెలిచింది. హెచ్‌డీ కుమారస్వామి సీఎం అయ్యారు. కానీ 2019లో ఆ ప్రభుత్వం కూలింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ జతకట్టిన విషయం తెలిసిందే. ఖర్గే తన ప్రసంగంలో మాట్లాడుతూ.. శరద్ పవార్, తిరుచ్చి శివతోనూ తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ ఇద్దరీ మళ్లీ రాజ్యసభలోకి ఎంటర్‌కానున్నారు. కేంద్ర మంత్రి అత్వాలే గురించి ప్రస్తావిస్తూ.. ఆయన తన పద్యంలోని ప్రధాని మోదీని మెచ్చుకుంటారని, ఇక ఆయనకు మరో పద్యం రాదు అని అన్నారు. దీంతో సభ్యులు నవ్వుకున్నారు.రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు.దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది.కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసుకున్నారు.

# బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయి

బాధాకరం. స్కూలు పిల్లలకు కూడా డ్రగ్స్ సరఫరా అవుతోంది. డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో సిట్ వల్ల ఒరిగేదేమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో జరిగిందో ఇక్కడా అదే జరుగుతుంది. సిట్‌తో జరిగేదేమీ ఉండదు. డ్రగ్స్, ల్యాండ్, లిక్కర్ దందాలన్నీ కాంగ్రెస్ కనుసన్నల్లో సాగుతోందిఆర్ఎస్ఎస్ ని నిషేధించాలని కాంగ్రెస్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. భారత నిఘా విభాగం 'రా'ను కూడా నిషేధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. చండూరులో కాంగ్రెస్ దుండగులు బీజేపీ కార్యకర్తలపై హత్యాయత్నం చేశారు. ఆస్పత్రిలో చికిత్స అందించకుండా కాంగ్రెస్ నేతలు ఒత్తిడి తీసుకొచ్చారు. తెలంగాణలో దారుణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. నల్లగొండలో ప్రజాస్వామ్యం లేదు. రాచరిక పాలన కొనసాగుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిపై పోలీసులు చేయి చేసుకున్నారు.పెద్దపల్లి, మంచిర్యాలలో పోలీసుల బలంతో బీజేపీని అణిచివేసే ప్రయత్నం జరుగుతోంది. బీజేపీ కార్యకర్తలపై హత్యా యత్నం చేస్తే ఓ చిన్న కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నాయకులు స్వార్థం కోసమే పోలీస్ వ్యవస్థను వాడుకుంటున్నారు. తెలంగాణలో గూండా రాజ్యం నడుస్తోంది. బీజేపీ కార్యకర్తలపై దాడి చేస్తే తిరగబడతాం అని హెచ్చరించారు. అలాగే, తెలంగాణలో కరెంట్ కోతలు విపరీతంగా ఉన్నాయి. కరెంట్ సరఫరా పూర్తి స్థాయిలో కొనసాగించాలి. పంటలు కూడా ఎండిపోతున్నాయి అని వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రధాని మోదీ సుపరిపాలన, అభివృద్ధి పట్ల ఆకర్షితులై తెలంగాణలో బీజేపీలోకి చేరికలు భారీ ఎత్తున కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యాలయంలో ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు చెందిన పలువురు ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరగా వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీ అద్భుత విజయం సాధించిందని, గతంలో 12 స్థానాలు ఉంటే, ఇప్పుడు 22 సీట్లను గెలుచుకోవడం పెరుగుతున్న ప్రజాదరణకు నిదర్శనమన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ రాజ్యసభకు ఎన్నిక కావడం గర్వంగా ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ ను బ్యాన్ చేయాలనే కాంగ్రెస్ డిమాండ్ విడ్డూరంగా ఉందని, అమెరికాకు చెందిన ఒక పక్షపాత సంస్థ రిపోర్టును పట్టుకుని కాంగ్రెస్ మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సంస్థ మన దేశ గూఢచారి సంస్థ 'రా' ను కూడా బ్యాన్ చేయాలని సిఫారసు చేసిందని, ఆర్ఎస్ఎస్ ని బ్యాన్ చేయాలంటున్న కాంగ్రెస్ పార్టీ మన దేశ రక్షణ సంస్థ అయిన 'రా' ని కూడా రద్దు చేయమంటుందో జవాబు చెప్పాలని డిమాండ్? చేశారు.లష్కరే తోయిబా కంటే హిందూ గ్రూపులే ప్రమాదకరమని ఆ రిపోర్ట్ చెబితే, కాంగ్రెస్ దాన్ని సమర్థిస్తుందని, అంటే కాంగ్రెస్ లష్కరే తోయిబాకు సపోర్ట్ చేస్తున్నట్లు ఉందని తల తోక లేని మాటలు కాంగ్రెస్ ?మాట్లాడుతుందని మండిపడ్డారు. వందేమాతరాన్ని అవమానిస్తుంటే కాంగ్రెస్ మౌనం ఎందుకు వహిస్తుందని ప్రశ్నించారు. గీతాలాపన చేస్తుంటే మజ్లిస్? ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.. దీనిపై కాంగ్రెస్ ఎందుకు స్పందించలేదని ఫైర్ అయ్యారు. వందేమాతరం అనేది దేశ స్వాతంత్ర పోరాట ఊపిరి దానిని అవమానిస్తే కాంగ్రెస్‌కు నోరు రాదా? అని నిలదీశారు.

# అమలు కాని గ్యారెంటీలు అర డజన్,జనాన్ని ముంచుడే కాంగ్రెస్ విజన్

అబద్ధాలు, అంకెలగారడీ, కట్టుకథల బోగస్ బడ్జెట్

ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిన భట్టి వట్టిమాటలు

అభివృద్ధికి పాతర, అవినీతి జాతర

స్కీమ్ లకు ఘోరీ, తెలంగాణ సంపద చోరీ

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం



హైదరాబాద్, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయని గ్యారెంటీలు అర డజన్ అని, నమ్మి ఓట్లేసిన జనాన్ని ముంచుడే కాంగ్రెస్ విజన్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అబద్ధాలు, అంకెలగారడీ, కట్టుకథల బోగస్ పద్దు అని ఆయన మండిపడ్డారు. బడ్జెట్ లో భట్టి వట్టిమాటలు ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేశాయని జీవన్ రెడ్డి విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణను ఆగం చేశారని ఆయన తెలిపారు. దివ్యాంగులకు బాకీ పడ్డ రూ.54,000, నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఊసే లేదని ఆయన విమర్శించారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ.24,000లో, సంవత్సరానికి రూ.12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందన్నారు. ఈ బడ్జెట్ లో స్కీమ్ లకు ఘోరీ కట్టి,స్కామ్ లకు తెర లేపారని ఆయన ఆరోపించారు. బీసీలకు నిధులు కేటాయించకుండా వారి గొంతు కోశారని, కళ్యాణ లక్ష్మీతో తులం బంగారం వస్తుందని ఆశించిన వారికి తీవ్ర నిరాశకు గురి చేశారని, జీవన్ రెడ్డి పేర్కొంటూ ఈ బడ్జెట్ చూసిన తర్వాత ప్రభుత్వ డొల్లతనం తేటతెల్లమైందన్నారు.దళితులకు కేటాయించే బడ్జెట్ ను కుదించారని, బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాశారని, వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ.4,000 చొప్పున మొత్తం రూ.54,000 బాకీ సంగతి ప్రస్తావన లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ, రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని, అభివృద్ధి కి పాతరేసి, అవినీతి జాతరకు తెరదీశారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# తెలంగాణ బడ్జెట్ రూ.3,24,234 కోట్లు.. శాఖల వారిగా కేటాయింపులు ఇలా




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టి..ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం బడ్జెట్ 2026-27ను 3,24,234 కోట్లుతో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,34,406 కోట్లు కాగా.. మూలధన వ్యయం 47,267 కోట్లుగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉన్న ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్ యూఎస్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి మూడు ట్రిలియన్ యూఎస్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే ఒక మహత్తర లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం విభాగాల వారీగా ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.

**బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా..**

వ్యవసాయం-రూ.23,179 కోట్లు
విద్యుత్‌శాఖ-రూ. 21,285 కోట్లు
విద్యాశాఖ-రూ.26,674 కోట్లు
మహిళ, శిశు సంక్షేమం-రూ.3143 కోట్లు
పశుసంవర్ధకశాఖ-రూ.1,529 కోట్లు
సివిల్ సప్లై-రూ.7,366 కోట్లు
వైద్యారోగ్యశాఖ- రూ.13,679 కోట్లు
రాజీవ్ యువవికాసం- రూ. 6000 కోట్లు
ఎస్సీ అభివృద్ధి- రూ.11784 కోట్లు
ఎస్టీ అభివృద్ధి రూ.7937 కోట్లు
మైనారిటీ సంక్షేమం- రూ.3769 కోట్లు
బీసీ సంక్షేమం : రూ.12,511 కోట్లు
ఇరిగేషన్ -రూ.22615 కోట్లు
మున్సిపల్ శాఖ- రూ.17907 కోట్లు
గృహ నిర్మాణం- రూ.7430 కోట్లు
ఐటీ- రూ.875 కోట్లు
చేనేత- రూ.258 కోట్లు
పరిశ్రమలు- రూ. 3490 కోట్లు
పంచాయతీ రాజ్- రూ.33688 కోట్లు
ఆర్అండ్‌బీ -- రూ.12789 కోట్లు
న్యాయ శాఖ- రూ.2367 కోట్లు
హోంశాఖ- రూ. 11907 కోట్లు
టూరిజం- రూ. 1224 కోట్లు
గోదావరి పుష్కరాలు -రూ.500 కోట్లు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం : ఈ పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభించనున్నారు. కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి దురదృష్టవశాత్తు చనిపోతే ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం దజేస్తారు. పేద, ధనిక అనే తేడా లేకుండా కుటుంబానికి రూ.5లక్షల జీవిత బీమా అందించే విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది....

# జనగణన లో మొదట ఇండ్ల గణన

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల,**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి,జిల్లా జనగణన అధికారి పాపయ్య,ఉపగణాంక అధికారి,అదనపు జనగణన అధికారి రాజేందర్ లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు,సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ,యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు.జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని,ప్రక్రియ నిర్వహణ,సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు.సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని,ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని,దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని,కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని,ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు.యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్,అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా,కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని,శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ కళాశాల ఘటన పై చర్యలు తీసుకోవాలి

వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్



జైపూర్, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** జైపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఏఐఎస్బి,ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు,యుఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ మాట్లాడుతూ..జైపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షల్లో మాస్క్ ఆఫింగు జరుగుతుందని రాష్ట్ర అబ్సర్వింగ్ కమిటీ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెంట్ కు షోకాజ్ నోటీసు ఇచ్చారని తెలిపారు.అదేవిధంగా ముగ్గురు సిబ్బందిని కూడా పరీక్ష కేంద్రం నుండి డ్రాప్ చేయాలని సూచించారు.షోకాస్ నోటీసుల ఆధారంగా విద్యార్థి సంఘంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయగా కళాశాలకు వెళ్లి అబ్జర్వేషన్ టీం ఇచ్చిన ఆదేశాలను పాటించాలని కళాశాల చీఫ్ సూపరింటెంట్ కు సూచించిన సందర్భంలో సమస్య పరిష్కారం విద్యార్థి సంఘం నాయకుడిగా అక్కడికి వెళ్లి సమస్యపై మళ్లీ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ అంశంపై షోకాజ్ నోటీసులను ఆధారంగా చేసుకుని జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యాలయంలో పరీక్షల నియంత్రణ అధికారికి ఫిర్యాదు చేశామని తెలిపారు.అంతర్గతంగా విచారణ చేపట్టిన ఇంటర్మీడియట్ అధికారులు ఇంటర్ పరీక్షలు ముగియడంతోటే ఇన్చార్జి ప్రిన్సిపల్ బాధ్యతలను తొలగించి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించారని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన గంటలోపే ఒక్క నిమిషం నిడివిగల ఎడిటెడ్ వీడియోని సోషల్ మీడియాలో ప్రచారం చేసి చీఫ్ సూపరింటెంట్ ను విద్యార్థి సంఘం నేత సన్నీ గౌడ్ వేధించారని పేర్కొంటూ తప్పుడు వార్తలు ప్రచారం చేశారన్నారు.వాస్తవాలపై మాట్లాడితే అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని,పూర్తి వీడియో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి సమస్యలపై ఫిర్యాదు చేస్తే కొందరు వేధింపులకు గురి చేయడం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు.వారం రోజుల క్రితానికి సంబంధించిన వీడియో ఇంటర్ అధికారులను కలిసిన తర్వాతే ఎలా విడుదల చేశారని,సమస్య తీవ్రత పెరుగుతుందని ఆందోళనలో పడే సమస్యను పక్కదారి పట్టించాలని ఆలోచనతో కొత్తగా అసత్య ప్రచారాలకి తెర లేపారని ఆరోపించారు.వామ పక్ష విద్యార్థి సంఘాలు వాస్తవాలను ఆధారంగా చేసుకుని సమస్యపై ఫిర్యాదులు,ఆందోళనలు చేపడతాయని,అది గ్రహించాలని సూచించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఘటనపై ఇంటర్ బోర్డు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరీక్షల్లో అవకతవకలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలపై వామపక్ష విద్యార్థి సంఘాలుగా కృషి చేస్తాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్,పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్,యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి,నాయకులు అరవిందు,కుతుబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసి షాలో తో సన్మానం చేశారు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** మిఠాయిలు తినిపించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా ఎస్సైలు రామకృష్ణ ని చంద్రశేఖర్ ని దీక్షిత మేడం ని శ్రీను బాబు క్రైమ్ ఎస్ఐ రవీందర్ రెడ్డి ని కలిసి శాలరీతో సన్మానం చేసి ఉగాది పండుగ శుభాకాంక్షలు జె పురందరెడ్డి తెలిపారు అధ్యక్షులు పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ ఏ సమస్యలున్నా పరిష్కరించడానికి ఎంతో కృషి చేస్తున్నారని కూకట్పల్లి సిఐ ని ఎస్ఐలకు ప్రత్యేక అభినందనలు మనస్ఫూర్తిగా అధ్యక్షులు జె సురేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్ పురుషోత్తం సూర్యనారాయణ నాని శ్రీధర్ రావు తదితరులు పాల్గొని పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు ముఖ్యంగా వివేకానంద నగర్ డివిజన్ ప్రజలకు కాలనీవాసులకు నాయకులకు అధికారులకు ముఖ్యంగా పత్రిక సోదరులకు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు పైన పేర్కొన్న వారి అందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు పురంధర్ రెడ్డి తెలిపారు.

## నాగ్సన్ పల్లి గ్రామంలో పరభవ నామ సంవత్సరాని పురస్కరించుకొని పంచాంగం

సర్పంచ్ కె రవికుమార్



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** సదాశివపేట మండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో ఉగాది పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ఆలయ పురోహితుడు రమేష్ పంతులు పంచాంగ శ్రవణం ద్వారా వివిధ రాశి ఫలితాల తోపాటు దేశ రాష్ట్ర రాజకీయ భవిష్యత్తు. రైతుల పాడిపంటలు. భవిష్యత్ కార్యాచరణ. రాసిఫలితాల్లో దోషాలకు నివారణ పూజలు లను పంచాంగ శ్రావణంలో క్లుప్తంగా తెలియజేశారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు ఉగాది పచ్చడి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయకులు రవి శివకుమార్ ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నర్సింలు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.


## భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం చేయండి

పాంప్లెంట్ ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సంబంధించిన పాంప్లెంట్ను సిఐ వెంకటేశం గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ పట్టణంలో రేపటినుండి నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించడం జరుగుతుంది . భగత్ సింగ్ పేరు మీద ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది . ఆయన 95వ వర్ధంతిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది . దీనికి సదాశిపేట సీఐ వెంకటేశం గారిని ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ కు రావాల్సిందిగా కోరడం జరిగింది అలాగే క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క టోర్నమెంట్ను విజయవంతం చేయాల్సిందిగా విద్యార్థులు యువతను కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ నవీన్ వినయ్ సంతోష్ భాను ప్రసాద్ తత్తలు పాల్గొన్నారు

## కర్ణాటక రాష్ట్రం యాద్గిరి జిల్లాలో స్వయంభువుగా వెలసి ప్రసిద్ధి గాంచిన శ్రీ సిద్దలింగేశ్వర స్వామివారిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ఉదయం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు స్వామివారికి అభిషేకం నిర్వహించి, అనంతరం అర్చన, మహా హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనాలు చేశారు. ఓం నమః శివాయ శివాయ గురవే నమః

## ప్రజల ప్రయోజనాలే పరమావధిగా



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ప్రజా ప్రభుత్వంలో వరుసగా నాలుగోసారి 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం కల్పించిన తెలంగాణ ప్రజానీకానికి, కాంగ్రెస్ నాయకత్వానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగుతోందని ఆయన పేర్కొన్నారు. పాలకులం కాదు, ప్రజల సేవకులం అనే భావనతో ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో ప్రజా వాగ్దానాలను నెరవేరుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రికార్డు స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాదారులుగా ఉంటూ, వారి అభ్యున్నతి కోసమే ఈ బడ్జెట్‌ను అత్యంత చిత్తశుద్ధితో రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు ఉంటే లైసెన్స్ లేదా ఆర్సీ సీజ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** కొత్త నిబంధనలతో త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న తెలంగాణ ప్రభుత్వం చలాన్ వచ్చిన 45 రోజుల్లో వాహనదారులు ఫిర్యాదు చేసి తమ అభ్యంతరాలను తెలిపేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న పోలీస్ యంత్రాంగం వాహనదారుడి ఫిర్యాదును పరిశీలించి, అధికారులు నిర్ణయం తీసుకున్నాక, ఆ నిర్ణయానికి అంగీకరిస్తే 30 రోజుల్లో చలాన్ కట్టాలని, లేదంటే 50% చలాన్ కట్టి కోర్టుకు వెళ్లొచ్చని, కోర్టుకు వెళ్లకపోతే చలాన్ కట్టడానికి 15 రోజులు గడువు ఇచ్చేవిధంగా నిబంధనలు అమలు చేసేలా ప్రణాళికకు పోలీస్ శాఖ ఏర్పాట్లు ఫిర్యాదు గురించి పూర్తి పరిష్కారం లభించినా కూడా చలాన్ కట్టకపోతే లైసెన్స్, ఆర్సీ సీజ్ అవ్వడమే కాకుండా, వాహనానికి సంబంధించిన అన్ని ఆర్టీఏ సేవలు డీ--యాక్టివేట్ అయ్యేలా, చలాన్ చెల్లిస్తేనే ఆర్టీఏ సేవలు తిరిగి యాక్టివేట్ అయ్యేలా నిబంధనలు ఈ అంశంపై త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న పోలీస్ శాఖ అధికారులు

## అల్లాపూర్ గాయత్రీ నగర్ లోని ఆలయ అభివృద్ధికి తన వంతు సాయంగా జనసేన నాయకులు : ప్రేమ కుమార్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 20- మార్చ్ -26:** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శ్రీ వివేకానంద నగర్ అల్లాపూర్ గాయత్రీ నగర్ డివిజన్లో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంట్ కాయితి యాదవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కల్వల ఏడుకొండలు మరియు జనసేన నాయకులు పవన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి అమ్మవారి దర్శనానంతరం ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రాంగణం లోని ఫ్లోరింగ్ కీ అవసరమైన గ్రానైట్ ఇస్తానాని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ వారు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే నా బలం దేవాలయ అభివృద్ధి నా బాధ్యత అని మమ్మారెడ్డి ప్రేమ కుమార్ స్పష్టం చేశారు భక్తుల సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆత్మూరి మోహన్, పాదం సూర్య, జయమ్మ శ్రీను,గణేశుల నాగేశ్వరరావు, జెల్లా రవి, సూర్యనారాయణ లలిత మాత గ్రూప్ సభ్యులు,మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు.



# రాజస్థానీ కన్నెలా జాన్వీ హొయలు

బాలీవుడ్ లో ఫ్యాషనిస్టాలు ఎందరు ఉన్నా అందరినీ డామినేట్ చేసేస్తోంది జాన్వీ కపూర్. జిమ్‌కి వెళ్లినా లేదా యోగా సెషన్స్, మార్కెట్ ప్లేస్ .. ఇంకేదైనా ఫిల్మీ ఈవెంట్ కి అటెండయినా, అక్కడ కళ్లన్నీ జాన్వీపైనే. షో స్టాపర్ గా, ఫ్యాషన్ గేమ్ ఛేంజర్ గా తనను తాను ప్రెజెంట్ చేసుకోవడంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది. ఈసారి కూడా తనదైన యూనిక్ లుక్ తో యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాజాగా ఇన్ స్టాలో మరో క్లాసిక్ లుక్ ని షేర్ చేయగా యువతరం మతులు పోగొడుతోంది. ఇది రాజస్తానీ కళంకార్ రూపం. కాటుక కళ్లు, వాలు జడ.. తీక్షణమైన చూపులతో.. అందమైన డిజైనర్ బ్లూ లెహంగాలో జాన్వీ ముగ్ధ మనోహర రూపం అందరినీ ఆకట్టుకుంటోంది. దీనికి వెడ్డింగ్ సీజన్ అంటూ సింపుల్ క్యాప్షన్ ని ఇచ్చింది జాన్వీ. ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ రాజస్థానీ జర్దోసి, కళంకార్ ల మిశ్రమంతో రూపొందించిన ఈ ప్రత్యేకమైన డిజైనర్ డ్రెస్ యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది. ఇక ఈ భారీతనం నిండిన డిజైనర్ లెహంగాకు తగ్గట్టే మెడలో ధరించిన హారం కూడా భారీతనంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. తన భుజాల మీదుగా పొడవాటి దుపట్టా మరో ప్రత్యేక ఆకర్షణ. ఈ దుపట్టాను ఎరుపు రంగు కళంకారీ డిజైన్, నీలి రంగు కళంకారీ జర్దోసి డిజైన్ తో ఎంతో లావిష్ గా తీర్చిదిద్దారు. జాన్వీ ధరించిన బ్లూ కలర్ దుపట్టాపై ఎరుపు రంగు గులాబీల ప్రింట్ కూడా మరింత అందాన్ని పెంచింది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! జాన్వీని చూడగానే రాజస్థానీ కన్నె సోయగం మతులు చెడగొడుతోంది! అంటూ బోయ్స్ కామెంట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ లుక్ కాదు.. సంథింగ్ స్పెషల్ లుక్! అంటూ చాలా మంది అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. రొటీన్ కి భిన్నంగా జాన్వీ కపూర్ తనను తాను ఎలివేట్ చేసుకుంటున్న తీరుకు చాలా మంది ఫిదా అయిపోయామని ప్రకటిస్తున్నారు. మొత్తానికి జాన్వీ కొత్త లుక్ కి అద్భుత స్పందన వచ్చింది. ఫ్యాషన్ సెన్స్ పరంగా ట్రెండ్స్ ని ఫాలో చేయడంలో జాన్వీ కపూర్ ఇతర నాయికల కంటే చాలా అడ్వాన్స్ డ్ గా ఉంది. బాలీవుడ్ లో జాన్వీతో పాటు, చాలా మంది నటవారసురాళ్లు తెరంగేట్రం చేసారు. సారా అలీఖాన్, అనన్య పాండే, తారా సుతారియా లాంటి సీనియర్ భామలకు కూడా జాన్వీ ఫ్యాషన్ సెన్స్ పరంగా తీవ్రమైన పోటీని ఇస్తోంది. ఇక ఖుషి కపూర్ తన సోదరి జాన్వీని ఫాలో చేసేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. మొత్తానికి ఫ్యాషనిస్టా వైబ్ గురించి ప్రస్థావించాలంటే నేటితరం భామలు జాన్వీని తలుచుకోవాల్సిందే. అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? %ూఽజవతీఱంవఎవత్% కెరీర్ మ్యాటర్ కి వస్తే, జాన్వీకపూర్ తదుపరి పెద్ది చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. దేవరలో ఎన్టీఆర్ సరసన నటించిన జాన్వీ వెంటనే చరణ్ సరసన పెద్దిలో అవకాశం దక్కించుకుంది. జాన్వీకి ఇద్దరు అగ్ర హీరోల సరసన బ్యాక్ టు బ్యాక్ నటించే అవకాశం వచ్చింది. ఎన్టీఆర్- కొరటాల దేవర 2 ని ప్రకటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్‌లో ఇటీవలే సన్నీ సంస్కారీకి తులసీ కుమారి%-% చిత్రంలో నటించింది. రోమ్ కామ్ జానర్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా ఆడింది.




రాజస్థానీ జర్దోసి, కళంకార్ ల మిశ్రమంతో రూపొందించిన ఈ ప్రత్యేకమైన డిజైనర్ డ్రెస్ యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది.



## అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..?

తెలుగులో రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకుంది శ్రీ లీల. ధమాకా హిట్ తర్వాత వరుస సినిమాలు చేసిన అమ్మడు సరైన ఫలితాలు రాబట్టుకోలేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పటికీ తన ప్రయత్నాలు కొనసాగిస్తుంది. రీసెంట్ గా వచ్చిన మాస్ జాతరతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కాలని చూసినా కూడా అది జరగలేదు. ఐతే శ్రీలీల తెలుగుతో పాటు హిందీలో సినిమాలు చేస్తుంది. తమిళ్ లో తొలి సినిమా పరాశక్తితో వస్తుంది. శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా.. %ూశ్రీంశీ =ఖుం% – 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా కనిపించనున్నారు. తమిళ్ లో శ్రీలీలకు తొలి అవకాశం గా పరాశక్తి వచ్చింది. ఈ సినిమాతో ఎలాగైనా కోలీవుడ్ లో తన టాలెంట్ ప్రూవ్ చేయాలని చూస్తుంది. తెలుగు సినిమాల్లో శ్రీలీల డ్యాన్స్ లకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. కానీ యాక్టింగ్ పరంగా ఆమెకు సరైన గుర్తింపు రావట్లేదు. అందుకే కోలీవుడ్ లో కొత్తగా కెరీర్ స్టార్ట్ చేసిన శ్రీ లీల బలమైన పాత్రలు, యాక్టింగ్ కి స్కోప్ ఉన్న రోల్స్ తో మెప్పించాలని చూస్తుంది. పరాశక్తి సినిమాతో శ్రీ లీల తమిళ్ లో తన సత్తా చాటాలని చూస్తుంది. సినిమా నుంచి వచ్చిన టీజర్ ఇంట్రెస్టింగ్ గా అనిపించగా రీసెంట్ గా పరాశక్తి నుంచి ఒక సాంగ్ కూడా రిలీజైంది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో.. పరాశక్తి సినిమా 2026 సంక్రాంతి రేసులో రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాతో శివ కార్తికేయన్ భారీ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తుంది. శ్రీ లీల కూడా ఈ సినిమాతో హిట్ టార్గెట్ పెట్టుకుంది. శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది. అక్కడ కూడా అమ్మడు తన డ్యాన్స్ అండ్ యాక్టింగ్ తో బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. శ్రీ లీల టాలెంట్ ని పర్ఫెక్ట్ గా వాడుకునే ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. తమిళ్ లో పరాశక్తితో అమ్మడికి మంచి క్రేజ్ వచ్చేలా ఉంది. రవితేజ.. ఇక నెక్ట్స్ ఇలా ఉండదేమో. కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లోనే కాస్త ఎక్కువ జాగ్రత్త పడాల్సి ఉంటుంది. పరాశక్తి విషయంలో శ్రీలీల మాత్రం చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు అర్థమవుతుంది. ఈ సినిమా రిలీజ్ తర్వాత శ్రీలీలకు కచ్చితంగా తమిళ్ లో వరుస ఛాన్స్ లు వచ్చి తీరేలా ఉన్నాయి. శివ కార్తికేయన్ మదరాసి మిస్ ఫైర్ అయ్యింది కాబట్టి పరాశక్తితో సర్ ప్రైజ్ చేయాలని చూస్తున్నాడు. ఆకాశమే హద్దు సినిమాతో మెప్పించిన డైరెక్టర్ సుధా ఈ సినిమాతో ప్రేక్షకులను మెప్పిస్తుందో చూడాలి.


## రవితేజ.. ఇక నెక్ట్స్ ఇలా ఉండదేమో..



మాస్ మహారాజా రవితేజకు ఈ మధ్య టైమ్ అస్సలు కలిసి రావడం లేదు. ఆయన బలం, బలగం అయిన 'మాస్' జానరే ఆయనకు పెద్ద దెబ్బ కొడుతోంది. పోలీస్ క్యారెక్టర్స్ తో ఇంతకుముందు మంచి సక్సెస్ అందుకున్నారు. కానీ ఈసారి ఆ సెంటిమెంట్ కూడా వర్కౌట్ కాలేదు. రీసెంట్‌గా రిలీజైన 'మాస్ జాతర' సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చూసి ఇండస్ట్రీ మొత్తం షాక్ అయింది. రొటీన్, అవుట్‌డేటెడ్ కంటెంట్‌తో వస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపించాయి. వరుస ఫ్లాపులతో ఆయన మార్కెట్ పూర్తిగా డల్ అయిపోయిందని, ఇక రవితేజ స్పీడుకు బ్రేకులు పడ్డాయనే కామెంట్స్ కూడా వచ్చాయి. కానీ, రవితేజ మాత్రం తన స్పీడ్ ఎక్కడా తగ్గించడం లేదు. ఫ్లాపులతో సంబంధం లేకుండా, ఆయన వరుసగా సినిమాలు సైన్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపిస్తోంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ ఇప్పటికే ఆయన చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి. లైనప్‌ను లోతుగా చూస్తే, అసలు స్ట్రాటజీ ఇప్పుడు అర్థమవుతోంది. ఇలాంటి రొటీన్ సినిమాలు ఇంక ఉండవేమో అన్నట్లుగా తన రూట్ మార్చేశారు. ఆయన సైన్ చేస్తున్నవి రొటీన్ సినిమాలు కావు, అన్నీ జానర్లను మార్చి కొడుతున్నవే. ఇది సినిమా సినిమాకూ గ్యాప్ ఇవ్వడం కాదు, జానర్ జానర్‌కూ గ్యాప్ ఇచ్చే కొత్త ప్లాన్. ప్రస్తుతం మాస్ రాజా చేతిలో ఉన్న '76' సినిమాను కిషోర్ తిరుమల డైరెక్ట్ చేస్తున్నాడు. ఇది పక్కా 'ఫ్యామిలీ కామెడీ డ్రామా'. 'భర్తమహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్‌తో, 2026 సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ యాక్షన్ సినిమా కాదు. ఆ తర్వాత లైనప్ ఇంకా ఆసక్తికరంగా ఉంది. 'నిన్ను కోరి', 'మజిలీ' లాంటి క్లాస్ లవ్ స్టోరీలు తీసిన శివ నిర్వాణతో '77' చేస్తున్నాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే, శివ నిర్వాణ కూడా తన జానర్ మార్చి, రవితేజతో ఒక 'థ్రిల్లర్' చేస్తున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, రవితేజను కొత్త కోణంలో చూపించడం ఖాయం. %ూశ్రీంశీ =ఖుం% – ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ఈ రెండు మాత్రమే కాదు, '78' ఏకంగా ఒక 'సూపర్ హీరో డ్రామా'. '%హీూణ%' ఫేమ్ కళ్యాణ్ శంకర్ ఈ సినిమాకు డైరెక్టర్. ఇక ఫైనల్‌గా, 'బింబిసార' లాంటి విజువల్ వండర్ ఇచ్చిన వశిష్టతో ఒక 'సైన్స్.ఫిక్షన్' డ్రామా కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ కథ మొదట రామ్ చరణ్ కోసం రాసుకున్నారట. అంటే, ఫ్యామిలీ, థ్రిల్లర్, సూపర్ హీరో, సైన్స్ ఫిక్షన్.. ఇలా రవితేజ లైనప్ మొత్తం కొత్త జానర్లతో నిండిపోయింది. ఫ్లాపులు వస్తున్నా, ఆయన ఖాళీగా కూర్చోలేదు, తనను తాను పూర్తిగా రీ ఇన్వెంట్ చేసుకునే పనిలో పడ్డాడని అర్థమవుతుంది.

# బీచ్‌లో రకుల్ ప్రీత్ స్టన్నింగ్ ఫోజ్

**తనదైన అందం, అద్భుత రూపలావణ్యంతోను రకుల్ ప్రీత్ మనసులను గెలుచుకుంటోంది.**



రకుల్ ప్రీత్ సింగ్ పరిచయం అవసరం లేదు. దక్షిణాదిన అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన రకుల్ ఫిట్నెస్ ఫ్రీక్ గాను ప్రజల మనసులపై చెరగని ముద్ర వేసింది. నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన తర్వాత రకుల్ లైఫ్ స్టైల్ పూర్తిగా మారిపోయిన సంగతి తెలిసిందే. జాకీ భగ్నానీ కూడా రకుల్ మాదిరిగానే ఫిట్నెస్ ఫ్రీక్ కావడంతో, ఈ జంట భారతదేశంలో అత్యంత ఫిట్టెస్ట్ కపుల్ గా పురస్కారాలను కూడా గెలుచుకున్నారు. హెల్దీ ఇండియా ప్రచారంలో ప్రధాని మోదీ ప్రశంసలను ఈ జంట అందుకున్నారు. ముఖ్యంగా రకుల్ అద్భుతమైన సమయపాలన, క్రమశిక్షణతో ఎల్లపుడూ తన అభిమానులకు ఫిట్నెస్ గోల్స్ ని సెట్ చేస్తూనే ఉంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ తనదైన అందం, అద్భుత రూపలావణ్యంతోను రకుల్ ప్రీత్ మనసులను గెలుచుకుంటోంది. ఇటీవల ఈ పంజాబీ బ్యూటీ ప్యూర్ ప్రెజెన్స్ అవార్డును గెలుచుకుంది. ఈ పురస్కారం కోసం పలువురు భామలు పోటీపడగా, చివరికి అవార్డ్ రకుల్ నే వరించింది. బాలీవుడ్ లో నిజమైన అందగత్తె ఎవరు? అనే చర్చకు ఇది దారితీసింది. దీపికా పదుకొనే, కృతి సనన్, అలియా భట్, రకుల్ ప్రీత్ సింగ్‌లను పరిశ్రమ స్వచ్ఛమైన అందగత్తె లుగా భావిస్తున్నట్టు మెజారిటీ అభిమానులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ భామలు సహజ సౌందర్యానికి ప్రతీకలు అంటూ కితాబిచ్చేస్తున్నారు. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! తాజాగా రకుల్ ప్రీత్ తన అభిమానుల కోసం సోషల్ మీడియాల్లో ఓ స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈ ఫోటోషూట్ కోసం ప్రత్యేకించి బీచ్ ఇసుకలో ఒక సెట్ ని కూడా డిజైన్ చేయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. రకుల్ అందమైన చారల చొక్కా, దానికి కాంబినేషన్ గా థై స్లిట్ డెనిమ్స్ ఫ్రాక్‌ని ధరించి సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. రకుల్ తన మెడలో ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ ఆభరణాన్ని హైలైట్ చేసిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? నేటి ప్రజలు పరిపూర్ణత కంటే వాస్తవికత వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. రకుల్ సహజ సౌందర్యం, ప్రత్యేక లక్షణాలు, అద్భుతమైన ఎక్స్ ప్రెషన్స్ కి ఫిదా అయిపోయామని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒరిజినల్ ఎక్స్ ప్రెషన్స్ తో ఆకట్టుకునే రకుల్ ను ఆరాధిస్తున్నారని చాలా మంది నెటిజనులు తాజా పోస్ట్ పై వ్యాఖ్యానిస్తున్నారు. రకుల్ ఫిల్టర్ లెస్ సౌందర్యానికి ఫిదా అయిపోయామని కొందరు ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. రవితేజ.. ఇక నెక్ట్స్ ఇలా ఉండదేమో.. కెరీర్ మ్యాటర్‌కి వస్తే.. 2009లో గిల్లీ అనే చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన రకుల్ ప్రీత్, 16ఏళ్ల కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించింది. గత ఏడాది ఆయలాన్, ఇండియన్ 2 లాంటి భారీ చిత్రాల్లో నటించింది. 2025లో మేరే హజ్బెండ్ కి బివి లో అంతర ఖన్నా అనే పాత్రలో అద్భుతంగా నటించింది. ప్రస్తుతం అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే సీక్వెల్‌లో నటిస్తోంది. పతి పత్ని ఔర్ వో దో ఇండియన్ 3 లాంటి భారీ చిత్రాల్లోను రకుల్ నటించాల్సి ఉంది. తదుపరి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్




రష్మిక నుంచి ఈ ఏడాది చివర్లో రాబోతున్న మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ ఏడాది నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి అంతా బాగా జరుగుతోంది. బాలీవుడ్ మూవీ ఛావాతో ఈ ఏడాదిని ఆరంభించి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. రష్మిక మందన్న ఈ ఏడాదిలో చేసిన అన్ని సినిమాలు కమర్షియల్‌గా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా వసూళ్లు సాధించాయి. సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా డిజాస్టర్ టాక్ దక్కించుకున్నప్పటికీ వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించడం ద్వారా కమర్షియల్‌గా పర్వాలేదు అనిపించుకుంది. కుబేరా సినిమాతోనూ వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించిన రష్మిక మందన్న ఇటీవల బాలీవుడ్ మూవీ థామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీ ప్రేక్షకులను థామా సినిమా ఆకట్టుకోవడంలో విఫలం అయ్యింది అంటూ విమర్శలు వచ్చాయి. కానీ సినిమా వసూళ్ల పరంగా మాత్రం డీసెంట్‌గానే నిలిచింది. థామా సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్స్ రాబట్టడంలో రష్మిక కీలక పాత్ర పోషించింది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సెన్సార్ కంప్లీట్ రష్మిక నుంచి ఈ ఏడాది చివర్లో రాబోతున్న మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అరవింద్ సమర్పిస్తున్న ఈ సినిమాపై అంచనాలు పెంచే విధంగా ట్రైలర్ ఆకట్టుకుంది. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో రష్మిక సందడి చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా ఒక మంచి ఫీల్ గుడ్ మూవీ అని, ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ అల్లు అరవింద్ ఇటీవల ఒక మీడియా సమావేశంలో పాల్గొన్న సమయంలో చెప్పిన విషయం తెల్సిందే. దాంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. రేపు విడుదల కాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు తాజాగా పూర్తి అయ్యాయి. చిత్ర యూనిట్ సభ్యులు తాజాగా సినిమా సెన్సార్ కంప్లీట్ పోస్టర్ ను షేర్ చేయడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించడం జరిగింది. %ూశ్రీంశీ =ఖుం% – అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? రష్మిక మందన్న హీరోయిన్‌గా... లేడీ ఓరియంటెడ్ మూవీ అంటూనే ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి యూ/ఎ సర్టిఫికెట్‌ను తీసుకోవడంతో ఇందులో ఉన్న ఆ ఎ కంటెంట్ ఏమై ఉంటుందా అనే చర్చ జరుగుతోంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకి చిన్న చిన్న కట్స్ చెప్పి, కొన్ని డైలాగ్స్‌ను మ్యూట్ చేసి యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. సినిమా విషయంలో సెన్సార్ బోర్డ్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని తెలుస్తోంది. సెన్సార్ కాపీ చూసిన సెన్సార్ బోర్డ్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు, ముఖ్యంగా ప్రొడక్షన్ టీం వారు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. సెన్సార్ బోర్డ్ సభ్యులు సైతం భావోద్వేగానికి గురి అయ్యే విధంగా ఈ సినిమాలోని కొన్ని సీన్స్ ఉన్నాయని, దాంతో సినిమా తప్పకుండా ప్రేక్షకులను మెప్పిస్తుందనే విశ్వాసం యూనిట్ సభ్యుల్లో మరింతగా పెరిగింది. రవితేజ.. ఇక నెక్ట్స్ ఇలా ఉండదేమో.. %ూఽజవతీఱంవఎవత్% అల్లు అరవింద్ సమర్పణలో... నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఈ సినిమాలో నట విశ్వరూపం చూపించినట్లుగా అనిపిస్తోంది. ఒక సింపుల్ గర్ల్ గా రష్మిక కనిపించింది, ఆ తర్వాత పరిణామాల కారణంగా ఆ సింపుల్ గర్ల్ పూర్తిగా మారుతుంది. ఆ క్రమంలో చాలా భావోద్వేగాలు ఉంటాయట. వాటన్నింటిని రష్మిక చక్కగా ప్రదర్శించింది అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఏ లేడీ ఓరియంటెడ్ సినిమాలకు దక్కని ఆధరణ కచ్చితంగా ఈ సినిమాకు దక్కుతుంది అనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన చివరి దశ ప్రమోషన్ జరుగుతోంది. మరికొన్ని గంటల్లో రాబోతున్న ఈ ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఎలా రష్మిక మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటుందా లేదా అనేది తెలియాలంటే ఈ కొన్ని గంటలు వెయిట్ చేయాల్సిందే. ప్రమోషన్ సమయంలో అల్లు అరవింద్ చేసిన కామెంట్స్ ఎంత వరకు నిజం అనేది కూడా మరికొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# 15 ఏళ్ళైనా పోరాడుతా..



ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్న పిల్లలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సోషల్ మీడియాలో లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేస్తుందనటంలో సందేహం లేదు.

సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత ఎక్కువగా సెలబ్రిటీలను టార్గెట్ గా చేస్తూ వారి వ్యక్తిగత విషయాలను బయటకు తీస్తూ.. కొంతమంది నెటిజన్స్ ట్రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ట్రోల్స్ ని కొంతమంది పట్టించుకుంటే.. మరి కొంత మంది చూసి చూడనట్టు వదిలేస్తారు.. ఇంకొంతమంది గట్టిగా కౌంటర్ ఇస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. అలాంటి వారిలో ప్రముఖ సింగర్ చిన్మయి కూడా ఒకరు. సింగర్ గా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా ఎంతో మంది హీరోయిన్లకు గాత్రదానం చేసిన ఈమె సమాజంలో ఆడవాళ్లకు ఏదైనా సమస్య ఏర్పడితే తన గళం విప్పుతుంది. %ూశ్రీంశీ =ఖుం% – 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్న పిల్లలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సోషల్ మీడియాలో లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేస్తుందనటంలో సందేహం లేదు. అందుకే చాలాసార్లు ఆమె ట్రోలింగ్ ఎదుర్కొంటూ ఉంటుంది. అలా ట్రోలింగ్ వచ్చిన ప్రతిసారి కూడా వాటిని తిప్పికొట్టే ప్రయత్నం కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే అలాంటి చిన్మయి తాజాగా తన పిల్లల్ని ఇందులోకి లాగుతూ ట్రోలింగ్ చేయడంపై ఆమె తట్టుకోలేకపోయింది. దీంతో వీసీ సజ్జనార్ ను ఆశ్రయించింది. నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని.. కేసు 15 సంవత్సరాలు నడిచినా తాను ధైర్యంగా ఎదుర్కొంటాను అంటూ చెప్పుకొచ్చింది. మరి అసలు విషయం ఏంటో ఇప్పుడు చూద్దాం. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ఒకవైపు ఈమె భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండగా.. మరొకవైపు కొంతమంది వ్యక్తులు ఆన్లైన్లో చాటింగ్ చేస్తూ చిన్మయిపై విరుచుకు పడడంతో ఆమె ట్రోలింగ్ ఎదుర్కొంటుంది. చిన్మయి మాట్లాడుతూ.." ఒకప్పుడు నిజం మాట్లాడినందుకు తమిళనాడు ఇండస్ట్రీ నన్ను ఏడు సంవత్సరాలు బ్యాన్ చేసింది. అయితే అప్పుడు అందరూ నన్ను దూషించారే కానీ నా కడుపున పుట్టిన పిల్లలను ఏమాత్రం దూషించలేదు. కానీ తెలంగాణలో మాత్రం ఇలాంటి ఆడదానికి పిల్లలు పుడితే ఆ పిల్లలు చచ్చిపోవాలని ఒక వ్యక్తి కామెంట్ చేశాడు. దీనిని నేను ఎప్పటికీ మర్చిపోను. నా జీవితంలో అతడిని క్షమించను. ఇక్కడితో ఈ విషయాన్ని విడిచిపెట్టను" అంటూ సదరు వీడియోలను, కాంటాక్ట్లను హైదరాబాద్ వీసీ సజ్జనార్ కు ట్యాగ్ చేసింది. తాను చట్టబద్ధంగా పోరాడడానికి సిద్ధమని.. ఈ కేసు ఒక 15 సంవత్సరాలు నడిచినా తాను వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాదు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సంబంధిత నిందితుడిని పట్టుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఈ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.